నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం మార్చి 20 2026
suryachitramagazine@gmail.com







# సమ్మర్ రేసులో హీరోయిన్ల సందడి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం మార్చి 20 2026


ఒకప్పుడు వేసవి వచ్చిందంటే చాలు పిల్లలకు సెలవులు. ఇక మన తెలుగువారికి ఉండే ఏకైక ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా. సినిమా.. సినిమా.. అంటూ వచ్చిన ప్రతీ సినిమాని చూడడమే పనిగా పెట్టుకుంటారు. దాంతో బాక్సాఫీస్ వద్ద సందడి మామూలుగా ఉండేది కాదు. కానీ ప్రస్తుతం పరిస్థితులు మారాయి. అందకు భిన్నంగా కనిపిస్తున్నాయి. కొత్త సినిమా రిలీజ్ లు తగ్గిపోవడంతో హడావుడి తగ్గింది. అయితే సినిమా అనేది ఎప్పుడు రిలీజ్ అయినా? హీరోలతో పాటు హీరోయిన్లు కూడా పోటీలో కనిపిస్తుంటారు. ఈసారి సమ్మర్ రేసులో హీరోయిన్ల మధ్య కూడా గట్టి పోటీనే నెలకొందని చెప్పాలి.

# సమ్మర్ రేసులో హీరోయిన్ల సందడి

సినీ పరిశ్రమలో హీరోల ఆధిపత్యం గురించి? వారు ప్రదర్శించే అభద్రతా భావం గురించి బాలీవుడ్ నటి తాప్సీ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. సినీ పరిశ్రమలో హీరోల ఆధిపత్యం విషయానికి వస్తే కొన్ని సినిమాల్లో తమ పాత్ర కంటే హీరో పాత్ర తక్కువగా ఉందంటే, నటించడానికి చిన్న హీరోలు కూడా వెనకడుగు వేస్తున్నారని కొంతమంది హీరోయిన్లు కుండబద్దలు కొట్టిమరీ చెబుతున్నారు. కథ బాగున్నా? కేవలం హీరోయిన్ డామినేట్ చేస్తుందనే భయంతోనే కొంత మంది హీరోలు ప్రాజెక్టులను వదులుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్క్రీన్‌పై హీరోయిన్ హైలైట్ అయితే తమ ఇమేజ్ దెబ్బతింటుందని కొంత మంది హీరోలు భావిస్తున్నట్లు ఇటీవలె ఓ టాప్ హీరోయిన్ వాపోయింది. ఒక కథకు ప్రాధాన్యతనిచ్చి, అందులో తమ పాత్ర పరిధి ఎంత ఉన్నా? నటించే జెన్యూన్ హీరోలు నేటి కాలంలో కరువయ్యారు. కేవలం హీరో సెంట్రిక్ సినిమాలకే ప్రాధాన్యత ఇచ్చే ధోరణి మారాలని కొంతమంది హీరోయిన్లు డిమాండ్ చేస్తున్నారు. తాప్సీ గతంలో నటించిన 'పింక్', 'తప్పడ్', 'బద్లా' వంటి చిత్రాల్లో ఆమె పాత్రలే కథను నడిపించాయి. ఇలాంటి లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో నటించడానికి అగ్ర హీరోలను పక్కన పెడితే? కనీసం అప్ కమింగ్ హీరోలు కూడా ఆసక్తి చూపకపోవడం ఆశ్చర్యకరంగా ఉందంది. హీరోయిన్ పక్కన సెకండ్ లీడ్‌గా కనిపిస్తే తమ మార్కెట్ పడిపోతుందనే అపోహలో హీరోలు ఉన్నారని భావిస్తున్నారు. ఇక సమంత కూడా ఎన్నో హీరోయిన్ సెంట్రిక్ సినిమాల్లో నటించింది. ఇక సినిమా అనేది ఒక టీమ్ వర్క్ అని, కథ డిమాండ్ మేరకు ఎవరి పాత్రకైనా ప్రాధాన్యత ఉండవచ్చని హీరోలు గుర్తించడం లేదంటూ వాపోయారు. కేవలం తన పాత్రే గొప్పగా ఉండాలి. హీరోయిన్ పాటలకే పరిమితం కావాలి అనే పాతకాలపు ఆలోచనల నుంచి పరిశ్రమ బయటకు రావాలి. జెన్యూన్‌గా కథను ప్రేమించే నటులు ఉంటేనే? వైవిధ్యమైన సినిమాలు వస్తాయి. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా? బలమైన పాత్రలు చేయాలనుకునే హీరోయిన్లకు హీరోల నుంచి సరైన సహకారం అందలేదన్నది అర్థమవుతుంది. మరి రాబోయే రోజుల్లో అయినా హీరోలు తమ అభద్రతా భావాన్ని వీడి కథా బలమున్న చిత్రాల్లో హీరోయిన్లతో కలిసి సమానంగా నటిస్తారో? లేదో? చూడాలి. చిత్ర పరిశ్రమలో మేల్ డామినేషన్ అనేది ఉన్నది వాస్తవం. దీనిపై ఇప్పటికే చాలా మంది హీరోయిన్లు తమ గళాన్ని వినిపించారు. హీరోలతో సమాన పారితోషికాలు తమకెందుకు ఇవ్వరని గొంతెత్తిన సందర్భాలెన్నో. అలాగే ఆన్ సెట్సలో హీరోతో సమానంగా తమనెందుకు ట్రీట్ చేయరని చాలా మంది నటీమణులు ఓపెన్ అయ్యారు. ఇకపోతే ప్రస్తుతం ఈ సమ్మర్‌లో హీరోలతో పాటు హీరోయిన్ల పోటా పోటీ వారి సందడి గురించి కూడా తెలుసుకుందాం.



టాలీవుడ్ సీతమ్మ మృణాల్ ఠాకూర్ యువ హీరో అడవి శేష్‌తో కలిసి నటిస్తోన్న 'డెకాయిట్' ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు క్లాస్, ఎమోషనల్ పాత్రల్లో మెప్పించిన మృణాల్ ఈ చిత్రంలో కాస్త రఫ్ అండ్ టఫ్ రోల్‌లో కనిపించబోతున్నట్లు సమాచారం. అడవి శేష్ మార్క్ యాక్షన్ థ్రిల్లర్ కావడంతో ఈ సినిమా సక్సెస్ మృణాల్‌ను కమర్షియల్ యాక్షన్ జోనర్‌లో కూడా టాప్ హీరోయిన్‌గా నిలబెడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే జరిగితే మృణాల్ ఖాతాలో మరో భారీ విజయం నమోదైనట్లే. పాత్రల విషయంలో ఎంతో సెలక్టివ్ గా ఉండే అమ్మడు ఫార్ములా మరోసారి సక్సెస్ అయినట్లే.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర








నిఖిల్ హీరోగా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పీరియాడిక్ డ్రామా 'స్వయంభు'. ఈ సినిమాలో ఇద్దరు క్రేజీ హీరోయిన్లు నభా నటేష్ – సంయుక్తా మీనన్ నటిస్తున్నారు. చాలా కాలం తర్వాత నభా నటేష్ ఓ భారీ ప్రాజెక్టుతో స్క్రీన్‌పై మెరుస్తున్నారు. సంయుక్త మీనన్ గోల్డెన్ లెగ్ సెంటిమెంట్‌ను మరోసారి ప్రూవ్ చేసుకోవాలని చూస్తోంది. ఈ సోషియో ఫాంటసీ చిత్రం ఇద్దరు భామల కెరీర్‌కు మైలేజ్ ఇచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా నభానటేష్ కి ఈ సినిమా విజయం అన్నది అత్యంత కీలకం. ఇప్పటికే అవకాశాలు లేక ఖాళీగా ఉంటుంది. 'స్వయంభు' రూపంలో అమ్మడికిది కెరీర్ టర్నింగ్ అవకాశం అనే చెప్పాలి. ఈ సినిమా ఫలితం ఏమాత్రం అటు ఇటూ అయినా? టాలీవుడ్ లో మరో ఛాన్స్ కష్టమనే చెప్పాలి. ఇదే సమ్మర్ రేసులో అందరి దృష్టిని ఎక్కువగా ఆకర్షిస్తుంది.



భాగ్యశ్రీ బోర్సే. అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తోన్న 'లెనిన్' చిత్రంలో అమ్మడు హీరోయిన్‌గా నటిస్తోంది. భాగ్యశ్రీకి టాలీవుడ్‌లో ఇప్పటి వరకు సరైన కమర్షియల్ బ్రేక్ దక్కని సంగతి తెలిసిందే. నటించిన సినిమాలన్నీ ఫ్లాప్ అవ్వడంతో? కెరీర్ డైలమాలో పడే పరిస్థితికి వచ్చేసింది. ఈ సినిమా హిట్ అయితేనే టాలీవుడ్‌లో ఛాన్సులు రానున్నాయి. భాగ్య శ్రీ సైతం ఈ ప్రాజెక్టుపై భారీ ఆశలు పెట్టుకుంది. ఈ వేసవి బాక్సాఫీస్ వద్ద కేవలం వసూళ్ల యుద్ధమే కాదు. హీరోయిన్ల ఉనికి కోసం జరుగుతున్న పోరాటం కూడా. వీరిలో ఎవరు సమ్మర్ క్వీన్ గా నిలుస్తారో? తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. అంతేకాక హీరోలతో సమానంగా ఏమాత్రం తగ్గకుండా తాము కూడా పోటీలో నిలవనున్నట్లు తెలుపుతున్నారు.






నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 20 2026




మనం సినిమాలో కామియో పాత్ర పోషించి.. అలా వచ్చి ఇలా మెరిసిన రాశి ఖన్నా ఊహలు గుసగుసలాడే చిత్రంలో శ్రీ సాయి శిరీష ప్రభావతి అలియాస్ ప్రభ క్యారెక్టర్ లో మెరిసి అందరి దృష్టిని ఆకట్టుకుంది. సింపుల్ స్మైల్ తో మెస్మరైజ్ చేసిన ఈ సొట్ట బుగ్గల సుందరి మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆ తర్వాత జోరు, జిల్, శివ, బెంగాల్ టైగర్, సుప్రీం, హైపర్, జై లవకుశ, రాజా ది గ్రేట్ అంటూ పలు చిత్రాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్న రాశి ఖన్నా 2017లో తొలిసారి విలన్ అనే మల యాళం చిత్రంలో నటించి మలయాళ సినీ పరిశ్రమకు పరిచయ మైంది.  ఉస్తాద్‌తో అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్న రాశి ఖన్నా.. మళ్లీ తెలుగులో అవకాశాలు అందుకుంటూ ఆక్సిజన్, టచ్ చేసి చూడు, తొలిప్రేమ, శ్రీని వాస కళ్యాణం ఇలా పలు చిత్రాలు చేసిన రాశిఖన్నా చివ రిగా 2022లో వచ్చిన థాంక్యూ సినిమా తర్వాత మళ్లీ కనిపించలేదు. ఇక తమిళ్, హిందీ చిత్రాలలోనే నటిస్తూ బిజీగా మారిన.. ఈమె మళ్లీ 20 25లో సిద్దు జొన్నల గడ్డ హీరోగా వచ్చిన తెలుసు కదా అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా పెద్దగా ఫలితాన్ని ఇవ్వలేదు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో ప్రేక్షకులను మాయ చేయడానికి సిద్ధమ య్యింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ హరీష్ శంకర్ కాంబినేషన్లో వస్తున్న ఈ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో మరో హీరోయిన్ శ్రీ లీలతోపాటు నటిస్తోంది. పుత్తడి బొమ్మల ఈవెంట్ కే స్పె షల్ అట్రాక్షన్.. మార్చి 19వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న నేప థ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహిం చారు. ఆ ఈవెంట్లో శ్రీ లీలతో పాటు రాశి ఖన్నా కూడా సందడి చేశారు. ముఖ్యంగా తన గ్లామర్ టచ్‌తో ఉస్తాద్ ఈవెంట్లో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది రాశిఖన్నా. హెవీ ఎంబ్రాయిడరీతో డిజైన్ చేసిన లెహంగాను ధరించి.. అందుకు తగ్గట్టుగా జువెలరీతో మరింతగా ఆకట్టుకుంది. ఇకపోతే నైట్ ఈవెంట్లో తన దుస్తులతో ఈవెంట్ కే స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిందని చెప్పవచ్చు. లెహంగాను చేతులతో పట్టుకొని.. స్టేజ్ పైకి అడు గులు వేస్తూ పదహారణాల తెలుగమ్మాయిలా అందరి దృష్టిని ఆకర్షించింది రాశి ఖన్నా. ఇక ఆ ఫోటోలను ఇప్పుడు తాజాగా తన ఇన్స్టాగ్రామ్ ఖాతా ద్వారా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతు న్నాయి. అమ్మడి అందానికి అభిమానులు సైతం ఫిదా అవుతు న్నారు. సింపుల్ స్మైల్‌తో తన గ్లామర్ టచ్‌తో ఈవెంట్ కే కొత్త అందాన్ని తీసుకొ చ్చింది ఈ లేడీ బ్యూటీ. మరొకవైపు ఈ సినిమా ప్రమోష న్స్‌లో జోరుగా పాల్గొంటుంది. రాశిఖన్నా.. ఈ సినిమా కథ వినకుండానే కేవలం పవన్ కళ్యాణ్ కోసం ఓకే చేశానని చెప్పిన ఈమె.. తెలుగు ఇండ స్ట్రీలో అలాంటి అవకాశం మరి ఎవరికి ఇస్తారు అని అడగగా.. వెంటనే మహేష్ బాబు అని చెప్పేసింది. ఇక త్వరలోనే ఆ కల కూడా నెరవేరాలని అభిమా నులు ఆకాంక్షిస్తున్నారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 20 2026






అమెజాన్ ప్రైమ్ వీడియో భారతీయ ప్రేక్షకులను అలరించడానికి ముందెన్నడూ లేని విధంగా అతిపెద్ద కంటెంట్ స్లేట్‌ను ప్రకటించింది. ముంబైలో జరిగిన ప్రైమ్ వీడియో ప్రెజెంట్స్ 2026 కార్యక్రమంలో భాగంగా దాదాపు 55కు పైగా ఒరిజినల్ సిరీస్‌లు, సినిమాలు, థియేట్రికల్ ఫిల్మ్‌ను అధికారికంగా ఆవిష్కరించింది. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ఈ ప్రాజెక్టులు విభిన్న జానర్లలో ప్రేక్షకులకు అద్భుతమైన వినోదాన్ని పంచనున్నాయి.

వెర్షన్, కిరణ్ అబ్బవరం-తిరువీర్ నటిస్తున్న తెలుగు డ్రామా గువ్వల చెరువు ఘాట్‌ను ప్రకటించారు. తమిళంలో వదంది, ఇన్‌స్పెక్టర్ రిషిల రెండో సీజన్లు రాబోతున్నాయి.

బాలీవుడ్ అగ్ర తారలు హృతిక్ రోషన్ కు చెందిన ఫిల్మ్ (స్టార్మ్, మెస్),


# ప్రైమ్ వీడియో 2026 మెగా లైనప్ - 55కి పైగా కొత్త సిరీస్‌లు, సినిమాలతో భారీ ప్రకటన

ది రివల్యూషనరీస్, విజయ్ వర్మ మట్కా కింగ్, రాపర్ నటిస్తున్న లుఖే, మరియు తొలి హిందీ స్వదేశీ సూపర్ హీరో సిరీస్ వంశ్ లాంటి కొత్త ప్రాజెక్టులతో పాటు విశేష ఆదరణ పొందిన ఫర్జీ సీజన్ 2, పంచాయత్ సీజన్ 5, కాల్ మీ బే సీజన్ 2, దహాద్ సీజన్ 2 సిరీస్‌లు తిరిగి రానున్నాయి.

ప్రాంతీయ వినోదాన్ని మరింత పెంచుతూ తేజ సజ్జా హోస్ట్‌గా ది ట్రైటర్స్ తెలుగు

అలియా భట్ కు చెందిన ఎటర్నల్ సన్‌షైన్ ప్రొడక్షన్స్ (డోంట్ బి షై) నిర్మాణ సంస్థలతో ప్రైమ్ వ్యూహాత్మక భాగస్వామ్యాలు కుదుర్చుకుంది.

కేవలం ఓటీటీకే పరిమితం కాకుండా, అమెజాన్ స్టూడియోస్ ద్వారా థియేట్రికల్ రంగంలోకి ప్రైమ్ అడుగుపెట్టింది. రాజ్‌కుమార్ రావు రఫ్తార్, కునాల్ ఖేము , ఏ.ఆర్. రెహమాన్ సంగీతంలో దిల్కుషి సహా మొత్తం 5 కొత్త భారతీయ సినిమాలను థియేటర్లలో విడుదల చేయనున్నట్లు తెలిపింది.




ప్రపంచవ్యాప్తంగా ప్రైమ్ వీడియో వృద్ధిలో భారతదేశం కీలక పాత్ర పోషిస్తోందని ప్రైమ్ ప్రతినిధులు శీలాంగి ముఖర్జీ, నిఖిల్ మధోక్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమ కస్టమర్లలో మూడింట రెండు వంతుల మంది 4 కంటే ఎక్కువ భాషల్లో కంటెంట్ చూస్తున్నారని, ఈ సరికొత్త లైనప్‌తో విభిన్నమైన మరియు అత్యుత్తమమైన కథలను అందిస్తూనే ఉంటామని వారు స్పష్టం చేశారు.

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం మార్చి 20 2026




# ఇండియన్ సినిమా రికార్డ్స్ తిరగరాసిన ఏకైక టాలీవుడ్ హీరో?

తెలుగు సినిమా సత్తాను ప్రపంచానికి చాటిన ధీరుడు ప్రభాస్. బాహుబలితో మొదలైన ఆయన రికార్డుల వేట నేటికీ ఆగడం లేదు. కేవలం టాలీవుడ్‌లోనే కాదు, బాలీవుడ్ బడా హీరోలను సైతం వెనక్కి నెట్టి ఇండియన్ సినిమా బాక్సాఫీస్ దగ్గర 1000 కోట్లు, 1800 కోట్ల క్లబ్‌లను పరిచయం చేసిన ఘనత ఆయనది. ఒక్క మాటలో చెప్పాలంటే, నేడు మనం చూస్తున్న పాన్ ఇండియా అనే పదానికి నిలువెత్తు రూపం ప్రభాస్. ఆయన సృష్టించిన అరుదైన రికార్డుల ప్రస్థానాన్ని ఇప్పుడు చూద్దాం. 1000 కోట్ల క్లబ్ కి ఆద్యుడు.. బాక్సాఫీస్ బాద్షా: భారతీయ సినీ చరిత్రలో 1000 కోట్ల గ్రాస్ వసూలు చేసిన మొదటి హీరోగా ప్రభాస్ రికార్డ్ సృష్టించారు. బాహుబలి 2 సినిమాతో ఆయన ఏకంగా 1800 కోట్ల వరల్డ్ వైడ్ గ్రాస్ సాధించి గ్లోబల్ లెవల్‌లో టాలీవుడ్ జెండా పాతారు. తెలుగు హీరోల్లోనే కాదు, ఇండియన్ సినిమాలోనే 1000 కోట్ల నెట్ కలెక్షన్లు అందుకున్న ఏకైక హీరోగా ప్రభాస్ నిలిచారు. ఇక సౌత్ నుంచి వెళ్లి హిందీ మార్కెట్‌లో 500 కోట్ల నెట్ వసూళ్లు సాధించిన నాన్-బాలీవుడ్ యాక్టర్ కూడా ఆయనే. ఈ రికార్డులు చూస్తుంటే ప్రభాస్ రేంజ్ ఏంటో అర్థమవుతుంది. ఓపెనింగ్స్ లో ప్రభాస్ కు సాటిలేరు: సినిమా ఏదైనా సరే, మొదటి రోజే ప్రభాస్ సృష్టించే హంగామా మామూలుగా ఉండదు. ఏకంగా 6 సినిమాలతో 100 కోట్ల ప్లస్ వరల్డ్ వైడ్ ఓపెనింగ్స్ సాధించిన ఏకైక స్టార్ ప్రభాస్. ఒక్క మొదటి రోజే 1 కోటి మందికి పైగా జనం థియేటర్లకు రావడం (బాహుబలి 2) అనేది ఒక అద్భుతం. అలాగే ఒకే రోజున 50 లక్షల మంది కంటే ఎక్కువ మందిని థియేటర్లకు రప్పించిన ఘనత కూడా ఆయన సొంతమే. ఇక ఏకంగా బుక్ మై షోలో 1 మిలియన్ కంటే ఎక్కువ ఇంట్రెస్ట్ ఉన్న మల్టిపుల్ సినిమాలు కలిగి ఉండటం ప్రభాస్ క్రేజ్‌కు నిదర్శనం. డిజిటల్ దునియాలోనూ డార్లింగ్ హవా: కేవలం థియేటర్లలోనే కాదు, యూట్యూబ్ రికార్డుల్లోనూ ప్రభాస్ కింగ్. బాహుబలి 2, సాహో వంటి సినిమాలతో 100 మిలియన్ హిందీ ట్రైలర్ వ్యూస్ సాధించిన మొదటి నాన్-బాలీవుడ్ హీరో ప్రభాస్. ఆదిపురుష్ టీజర్ కూడా 24 గంటల్లో అత్యధిక వ్యూస్ సాధించి డిజిటల్ ప్రపంచాన్ని షేక్ చేసింది. తమిళనాడులో 100 కోట్ల నెట్ వసూలు చేసిన మొదటి నాన్-తమిళ్ హీరోగా కూడా రికార్డ్ సృష్టించారు. ఇక అంటే ఆయన కేవలం ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని భాషల ప్రేక్షకులను మెప్పించగలరని నిరూపించారు. ఆధునిక భారతీయ సినిమా సూపర్ స్టార్: నేటి తరం పాన్ ఇండియా సినిమాలకు ప్రభాస్ ఒక గైడ్ లాంటి వారు. ఏకంగా 10 కోట్ల ఓవర్సీస్ ఫుట్‌ఫాల్స్ సాధించిన ఘనత ఆయన వల్లే సాధ్యమైంది. బాలీవుడ్ స్టార్స్ కూడా ప్రభాస్ రికార్డులను చూసి ఆశ్చర్యపోయే స్థాయికి ఆయన ఎదిగారు. రికార్డులు ఎవరైనా సృష్టించవచ్చు కానీ, వాటిని మళ్ళీ తిరగరాయడం మాత్రం డార్లింగ్ ప్రభాస్‌కే చెల్లింది. భవిష్యత్తులో రాబోయే ప్రాజెక్టులతో ప్రభాస్ మరిన్ని అంతర్జాతీయ రికార్డులను కొల్లగొట్టడం ఖాయం అన్నటున్నారు అభిమానులు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 20 2026





# బర్త్‌డే స్పెషల్

**తెలుగు హీరో శ్రీకాంత్ హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు అవతారాల్లో కనిపించారు. హీరో విలన్ కామెడీ ఇలా ఒకటి కాకుండా అన్ని పాత్రల్లో మెప్పించిన అరుదైన నటుడు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి 100 సినిమాలకు పైగా నటించాడు. మార్చి 23వ తేదీ శ్రీకాంత్ పుట్టిన రోజు ఈ సందర్భంగా ఆయన సినీ కెరీర్, జీవిత విశేషాల గురించి తెలుసుకుందాం..**

ముప్పైఏళ్ళ కింద ఆయన ఇమేజ్ ఓ రేంజ్‌లో ఉండేది. ఏడాదికి అరడజను సినిమాలు చేసేవాడు. ఇప్పటికి శ్రీకాంత్ అంటే బిజీ ఆర్టిస్ట్. 1968 మార్చి 23న కర్ణాటకలోని కొప్పల్ జిల్లా గంగావతిలో జన్మించాడు శ్రీకాంత్. చిన్నప్పటి నుంచి నటుడు కావాలనేది ఈయనకున్న ఆశ. అందుకే ఫిల్మ్ ఇనిస్టిట్యూట్లో చేరి డిప్లమా కూడా పొందాడు. చిన్ననాటి నుంచి కూడా చిరంజీవి సినిమాలు చూసి మరింత ఇన్స్‌పైర్ అయ్యాడు శ్రీకాంత్. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత అదే చిరంజీవికి నమ్మినబంటుగా మారిపోయి.. అతడి తమ్ముడు లిస్టులో చేరిపోయాడు. తనకు పవన్ కల్యాణ్ ఎంతో శ్రీకాంత్ కూడా అంతే అని చాలా సార్లు చిరంజీవి చెప్పాడంటే శ్రీకాంత్‌పై మెగాస్టార్‌కు ఎంత ప్రేమ ఉందో అర్థం అయిపోతుంది.

ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత అవకాశాలు కోసం చాలా కష్టపడ్డాడు శ్రీకాంత్. తనకు వచ్చిన ఏ చిన్న అవకాశాన్ని కూడా ఈయన వదులుకోలేదు. ఉషాకిరణ్ మూవీస్ నిర్మించిన పీపుల్స్ ఎన్ కౌంటర్ సినిమాతో తొలిసారి స్క్రీన్ మీద కనిపించాడు. ఆ సినిమా కోసం ఆయన ఐదు వేల రూపాయల పారితోషికం అందుకున్నాడు.

అక్కడి నుంచి చిన్న చిన్న సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో గుర్తింపు సంపాదించుకోవడం మొదలుపెట్టాడు శ్రీకాంత్. కెరీర్ మొదట్లో ప్రెసిడెంట్ గారి పెళ్ళాం, అబ్బాయిగారు, వారసుడు లాంటి చాలా సినిమాల్లో నెగిటివ్ పాత్ర చేశాడు శ్రీకాంత్. తొలిసారిగా వన్ బై టు సినిమా హీరో అయ్యాడు.

అలా రామానాయుడు నిర్మించిన తాజ్ మహల్ సినిమాతో క్రేజీ హీరో అయ్యాడు. అందులో వివాదాస్పద హీరోయిన్ మోనికా బేడీ నటించింది. ఆ వెంటనే వచ్చిన దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు పెళ్లి సందడి సినిమాతో స్టార్ హీరో అయిపోయాడు శ్రీకాంత్. ఆ తరువాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు.

అలా శ్రీకాంత్ నటించిన 90టీస్ సినిమాలన్నీ హిట్ అయ్యాయి. వినోదం, ఎగిరే పావురమా, ఆహ్వానం, మా నాన్నకి పెళ్లి, కన్యాదానం, ప్రేయసి రావే ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సినిమాలు శ్రీకాంత్‌ను తిరుగులేని హీరోగా నిలబెట్టాయి. ఆయనకు అప్పట్లో భారీగా ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉండేది. అప్పట్లో చంద్రలేఖ సినిమాలో శ్రీకాంత్ అభిమానిగా నాగార్జున కనిపించడం విశేషం.

క్షేమంగా వెళ్లి లాభంగా రండి, చాలా బాగుంది, దేవుళ్ళు, నిన్నే ప్రేమిస్తా, ఖడ్గం, ఆపరేషన్ దుర్యోధన లాంటి విజయాలు ఈయన ఖాతాలో ఉన్నాయి. ఇన్నేళ్ల కెరీర్లో 125 సినిమాలు చేశాడు శ్రీకాంత్. అందులో చాలా వరకు ఫ్లాపులు ఉన్నా కూడా హిట్ అయిన సినిమాలు మాత్రం శ్రీకాంత్ లోని నటుడిని బయటికి తీసుకొచ్చాయి. ఎలాంటి ఎమోషన్ అయినా కూడా ఈయన ఫేస్‌లో చాలా అద్భుతంగా పలుకుతుంది.

శ్రీకాంత్ 100వ సినిమా మహాత్మా తన ప్రాణ స్నేహితుడు కృష్ణ వంశీ దర్శకత్వంలో నటించాడు. మహాత్మ కమర్షియల్‌గా విజయం సాధించకపోయినా శ్రీకాంత్‌కు గుర్తింపు తీసుకొచ్చింది. ఈ సినిమాలో నటుడిగా ఎంతో ఎత్తుకు ఎదిగిపోయాడు శ్రీకాంత్. తన 100వ సినిమాను తానే నిర్మించాడు కూడా. సినిమాలే కాకుండా బిజినెస్‌లోనూ శ్రీకాంత్ సత్తా చూపిస్తున్నాడు.

హీరోగా మార్కెట్ లేదు అని తెలిసిన మరుక్షణం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారిపోయాడు శ్రీకాంత్. ఈయన హీరోగా ఎంతో బిజీగా ఉన్న సమయంలో కూడా సంక్రాంతి, శంకర్ దాదా ఎంబిబిఎస్ లాంటి సినిమాలలో వెంకటేష్, చిరంజీవి లాంటి హీరోలతో కలిసి నటించాడు శ్రీకాంత్. బాలయ్యతో శ్రీరామరాజ్యం సినిమాలో లక్ష్మణుడి పాత్రను అద్భుతంగా నటించాడు. ఆయన కెరీర్లో ఎన్నో చెప్పుకోదగ్గ పాత్రలు ఉన్నాయి.

వివాదాలకు చాలా దూరంగా ఉండే శ్రీకాంత్.. ఇండస్ట్రీలో అందరికీ తలలో నాలుకలా ఉంటాడు. మా అసోసియేషన్ లో కూడా చురుకైన పాత్ర పోషిస్తుంటాడు. ఆయన వ్యక్తిగత విషయానికొస్తే హీరోయిన్ ఊహను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఈ ఇద్దరు అప్పట్లో ఆమెతో పాటు మరి కొన్ని సినిమాలు చేశారు. అదే సమయంలో ప్రేమలో పడిన శ్రీకాంత్, ఊహ పెళ్లి చేసుకున్నారు. ఈ జంటకు ముగ్గురు పిల్లలు ఉన్నారు.

శ్రీకాంత్ పెద్ద కుమారుడు రోషన్ నిర్మల కాన్వెంట్ సినిమాతో ఇప్పటికే హీరో అయ్యాడు. పెళ్లి సందడి సినిమాతో హీరోగా మరో ఎత్తు ఎదిగాడు రోషన్. ఇలాగే ఇంకా అద్భుతంగా కొనసాగాలని శ్రీకాంత్ అభిమానులు కోరుకుంటున్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర


# ఇరుగు పొరుగు



## దురంధర్‌తో పూర్తి వైభవం

రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ ధురంధర్. ఆదిత్యధర్ తెరకెక్కించిన ఈ మూవీ గత ఏడాది విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. వరల్డ్ వైడ్‌గా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. గల్ఫ్ దేశాలలో బ్యాన్ చేసినా కేవలం మౌత్ టాక్‌తో ఈ సినిమా ఊహించని విధంగా రూ.1400 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి సంచలనం సృష్టించింది. ఒక్క సారిగా యావత్ ప్రపంచం బాలీవుడ్ వైపు ఆశ్చర్యంతో తిరిగి చూసేలా చేసింది. అంతే కాకుండా బాలీవుడ్ ఇండస్ట్రీ హాట్ టాపిక్ అయ్యేలా చేసింది. ఈ మూవీ సాధించిన సంచలన విజయం నేపథ్యంలో సీక్వెల్‌గా వస్తున్న 'ధురంధర్ ది రివేంజ్'పై అంచనాలు తారా స్థాయికి చేరుకు న్నాయి. టీజర్, ట్రైలర్ ఓ రేంజ్‌లో ఉండటం, ఇండియన్ సినిమాల్లో ఇంత వరకు చూడని హార్డ్ కోర్ యాక్షన్ సన్నివేశాలు ఉండటం, రణ్ వీర్‌సింగ్ బీస్ట్ అవతార్‌ని ఓ రేంజ్‌లో చూపించడంతో సహజంగానే ధురంధర్ 2 పై అంచనాలు స్కై హైకి చేరుకున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమాలతో బాలీవుడ్ ఫైన్ అవుతోందని, మళ్లీ పుంజుకుంటోందనే చర్చ మొదలైంది. గతంలో ఇండియన్ సినిమా అంటే బాలీవుడ్ మాత్రమే అనే టాక్ ఉండేది. కానీ బాహుబలి తరువాత ఆ భావన అందరిలోనూ తొలగిపోవడం, దృష్టి మొత్తం సౌత్ వైపు తిరగడం..ఇదే సమయంలో కరోనా కారణంగా ఉత్తరాది ప్రేక్షకులు బాలీవుడ్ సినిమాలపై ఆసక్తిని చూపించకపోవడంతో క్రమ క్రమంగా బాలీవుడ్ క్రేజ్ తగ్గుతూ వచ్చింది. అదే సమయంలో రిలీజ్ అయినా సినిమాలేవీ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోవడంతో బాలీవుడ్ తన ప్రాభవాన్ని, ప్రేక్షకుల్లో క్రేజ్‌ని కోల్పోయి ధీన స్థితికి చేరుకుంది. ఆ టైమ్‌లో సన్నీడియోల్ 'గదర్ 2' రూ.690 కోట్లకు పైనే రాబట్టి బ్లాక్ బస్టర్ అనిపించుకుంది. ఇదే ఊపులో వచ్చిన షారుక్ ఖాన్ 'పఠాన్ రూ.1000 కోట్లకు పైనే రాబట్టి బాలీవుడ్‌కు సరికొత్త జోష్‌ని తీసుకొచ్చింది. అజయ్ దేవగన్ 'దృశ్యం2' కూడా సూపర్ హిట్ అనిపించుకుని మంచి వసూళ్లని రాబ ట్టింది. ఇక అదే ఏడాది విడుదలైన రణ్‌బీర్ కపూర్ 'యానిమల్' రూ.900 కోట్లకు మించి రాబట్టడంతో బాలీవుడ్ పుజుకోవడం మొదలు పెట్టింది. ఆ తరువాత షారుక్ 'జవాన్' సక్సెస్ సాధించిన మరింత ఊపునిచ్చింది. 2024లో శ్రద్ధా కపూర్ స్త్రీ2, కార్తిక్ ఆర్యన్ భూల్ భులయ్యా 3 వరుసగా సూపర్ హిట్‌లు, బ్లాక్ బస్టర్‌లు కావడం తెలిసిందే. అయితే ఆ తరువాత విడుదలైన సినిమాల్లో చాలా వరకు బాలీవుడ్‌ని తీవ్ర నిరాశకు గురి చేసి మళ్లీ ట్రాక్ తప్పేస్తున్నామా? అనే అనుమానాల్ని కలిగించాయి. అయితే రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' మాత్రం బాలీవుడ్ ని మరింత ఫైన్ అయ్యేలా చేసింది. అండర్ డాగ్‌లా సైలెంట్‌గా విడుదలైన ఈ సినిమా కేవలం మౌత్ టాక్‌తో ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఒక్కసారిగా యావత్ ప్రపంచాన్ని బాలీవుడ్ వైపు ఆశ్చర్యంగా చూసేలా చేసింది. మార్చి 19న విడుదలవుతున్న 'ధురంధర్ 2' ప్రీమియర్‌లతో రికార్డుల మోత మోగిస్తోంది. ఈ సినిమాతో బాలీవుడ్ కు పూర్వవైభవం వచ్చేసినట్టేనని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రేజ్‌ని 'రామాయణ', కింగ్, మాతృభూమి వంటి సినిమాలు కొనసాగించడం ఖాయమని తెలుస్తోంది.

## విజయ్-త్రిష రూమర్స్‌పై ఖుష్బూ స్పందన

తమిళ స్టార్ హీరో విజయ్, నటి త్రిషల వ్యక్తిగత జీవితం గురించి గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. ఈ రూమర్స్‌పై సీనియర్ నటి ఖుష్బూ తాజాగా స్పందిస్తూ గట్టి కౌంటర్ ఇచ్చారు. ఇతరుల వ్యక్తిగత విషయాల్లో తలదూర్చి ఆనందం వెతుక్కునే వారిపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రిష తనకి ఎంతో సన్నిహితురాలని, ఆమె వ్యక్తిత్వం గురించి తెలియని వారు చేసే కామెంట్స్‌ను అస్సలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఖుష్బూ కుండబద్దలు కొట్టారు. ఆ వివరాలు ఇలా వున్నాయి.. త్రిష వ్యక్తిత్వంపై ఖుష్బూ ప్రశంసలు: ఒక ఇంటర్వ్యూలో ఖుష్బూ మాట్లాడుతూ, విజయ్ మరియు త్రిష ఇద్దరూ తనకు వ్యక్తిగతంగా బాగా తెలుసని చెప్పారు. ముఖ్యంగా త్రిష గురించి ప్రస్తావిస్తూ, తను చూసిన గొప్ప మహిళల్లో త్రిష ఒకరని కొనియాడారు. ఆమె ఎంతో మృదుస్వభావి అని, ఎప్పుడూ హుందాగా ఉంటుందని తెలిపారు. ఇక ప్రస్తుత రోజుల్లో ఎవరైనా చిన్న తప్పు చేసినా, లేదా చివరికి తుమ్మినా సరే వేలెత్తి చూపే పరిస్థితులు ఉన్నాయని, ఇది చాలా దురదృష్టకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. త్రిష లాంటి వ్యక్తిపై అనవసరపు నిందలు వేయడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. పైశాచిక ఆనందం పొందుతున్నారు: రూమర్స్ సృష్టించే వారిపై ఖుష్బూ నిప్పులు చెరిగారు. ఎదుటివారి జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని ఆరాటపడేవారు, వారి గురించి తప్పుగా మాట్లాడుతూ ఒక రకమైన పైశాచిక ఆనందం పొందుతారని విమర్శించారు. ఇక సెలబ్రిటీల వెనుక పడి వారి ప్రైవసీని దెబ్బతీసే సంస్కృతి ఇప్పుడు చెన్నైలో కూడా మొదలవ్వడం బాధాకరమని అన్నారు. ఇలాంటి కామెంట్స్ చేసే వారిలో 99 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదని, అలాంటి అనామకుల మాటలకు స్పందిస్తూ మన విలువైన సమయాన్ని వృథా చేయకూడదని త్రిషకు సూచించారు. రాజకీయాలతో ముడిపెట్టడం తప్పు: విజయ్ రాజకీయాల్లోకి వస్తున్న తరుణంలో, ఈ రూమర్స్ ఆయన కెరీర్‌పై ప్రభావం చూపుతాయా? అన్న ప్రశ్నకు ఖుష్బూ చాలా స్పష్టంగా సమాధానం ఇచ్చారు. ఎవరికి ఓటు వేయాలో ప్రజలకు బాగా తెలుసని, నాయకుడి వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం సరైన పద్ధతి కాదని చెప్పారు. ఈ వివాదంతో అసలు సామాన్య ప్రజలకు ఏం సంబంధం ఉందో తనకు అర్థం కావడం లేదని ఆమె పేర్కొన్నారు. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత విషయమని, దానిని భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. సెలబ్రిటీలన్నాక రూమర్స్ రావడం సహజమే అయినా, అవి వారి హుందాతనాన్ని దెబ్బతీసేలా ఉండకూడదని ఖుష్బూ మాటల సారాంశం. ఎదుటివారి వ్యక్తిగత గౌరవాన్ని కాపాడటం అనేది అందరి బాధ్యత అని ఆమె గుర్తుచేశారు. ఖుష్బూ ఇచ్చిన ఈ ఘాటు స్పందన ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వివరణతోనైనా విజయ్-త్రిషలపై వస్తున్న వార్తలకు చెక్ పడుతుందేమో చూడాలి.






సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 20 2026








## రజనీకాంత్‌ను డీఎంకే బెదిరించిందా?

ఉస్తాద్ భగత్‌సింగ్ లేటుకి అసలు కారణం త్రివిక్రమా?కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్ రాజకీయ అరంగేట్రంపై టీవీకె నేత వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తీవ్ర చర్చకు తెరతీసింది. ఈ వివాదంపై తాజాగా రజనీకాంత్ సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా స్పందించారు. తనపై వస్తున్న వార్తల్ని వట్టి పుకాఆర్లేనని కొట్టిపారేశారు. అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుందన్నారు. వివారాల్లోకి వెళితే..స్టార్ హీరో దళపతి విజయ్ టీవీకే పార్టీ జనరల్ సెక్రటరీ ఆదవ్ అర్జున ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ రజనీకాంత్ రాజకీయ అరంగేట్రంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు.  ఆయన రాజకీయాల్లోకి ప్రవేశించేందుఉ ప్రయత్నించిన సమయంలో డీఎంకే పార్టీ ఆయనపై బెదిరింపులకు పాల్పడిందని సంచలన ఆరోపణలు చేశారు. ఈ విషయంలో తాను నటుడిపై విమర్శలు చేయాలనుకోవడం లేదని, ఇలాంటి ఒత్తిళ్లకు తమ నేత విజయ్ తలొగ్గరని చెప్పడమే తన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను డీఎంకే పార్టీ నేతలు తీవ్రంగా ఖండిచారు. రాజకీయ లబ్ది కోసమే టీవీకే నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివాదంపై రజనీకాంత్ అభిమానులు కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.  వచ్చే నెలలో తమిళనాడుతో ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాన పార్టీల మధ్య తాజా వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ నేపథ్యంలోనే రజనీకాంత్ ఈ వివాదంపై తనదైన స్టైల్లో కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆసక్తికరమైన ప్రెస్ నోట్‌ని షేర్ చేశారు. 'టీవీకెలో ఉన్నత స్థాయిలో ఉన్న ఒక నేత నాపై చేసిన వ్యాఖ్యలు అబద్ధం. ఆయన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నాకు మద్దతుగా నిలిచిన రాజకీయ, సినీ ప్రముఖులు, మీడియా మిత్రులు. అభిమానులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఈ విషయంలో నేను చెప్పేది ఒక్కటే. కాలం మాట్లాడకపోవచ్చు కానీ సరైన సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానమిస్తుంది' అని తన పోస్ట్‌లో స్పష్టం చేశారు. **2021** తమిళనాడు ఎన్నికలకు ముందు రజనీకాంత్ సినిమాలకు గుడ్ బై చెప్పేసి రాజకీయాల్లోకి ప్రవేశించాలనుకున్నారు. దీనిపై పెద్ద ప్రచారమే జరిగింది. 'రజనీ మక్కల్ మండ్రం' అనే పేరుని పార్టీకి పెడుతున్నట్టుగా వార్తలు షికారు చేశాయి. అయితే అనూహ్యంగా రజనీ రాజకీయ అరంగేట్రానికిసంబంధించయిన పనులని అర్థాంతరంగా నిలిపివేసి అభిమానులుకు షాక్ ఇచ్చారు.  తను ఎలాంటి రాజకీయ పార్టీని స్థాపించడం లేదని, రాజకీయాల్లోకి రావడం లేదని స్పష్టం చేయడంతో అసలు ఏం జరిగింది? రజనీ ఎందుకిలాంటి నిర్ణయం తీసుకున్నారు? అని అంతా అవాక్కయ్యారు. ఉన్నట్టుండి రజనీ రాజకీయ అరంగేట్రాన్ని నిలిపి వేయడం, రాజకీయాలకు దూరంగా ఉండటం ప్రతి ఒక్కరినీ షాక్‌కు గురి చేసింది. ఈ నేపథ్యంలోనే టీవీకే నేత చేసిన వ్యాఖ్యలు ప్రధాన్యం సంతరించుకున్నాయి. ఈ ప్రచారాన్ని బట్టి రజనీని నిజంగానే డీఎంకే వర్గాలు భయపెట్టాయా? అందుకే ఆయన రాజకీయాల్లోకి రావడం లేదని రజనీ ఒప్పుకున్నారా? అనే సందేహం వ్యక్తమవుతోంది.

నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం మార్చి 20 2026





డైరెక్టర్ స్పెషల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ లో దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, గతంలో వచ్చిన వివాదాలపై ఆయన తాజాగా క్లారిటీ ఇచ్చారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ వల్ల ఉస్తాద్ లేట్ అయిందన్న రూమర్లపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిజానికి పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత రీ ఎంట్రీలో ఆయన వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో వంటి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆ సినిమాలన్నీ రీమేక్ కావడంతో, అప్పట్లో చర్చలు మొదలయ్యాయి. ముఖ్యంగా హరీష్ శంకర్ దర్శకత్వంలో ప్రకటించిన భవదీయుడు భగత్ సింగ్ (ఉస్తాద్ భగత్ సింగ్) ప్రాజెక్ట్ ఆలస్యం కావడంతో, పలు రూమర్లు చక్కర్లు కొట్టాయి. ముఖ్యంగా హరీష్ శంకర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ మధ్య విభేదాలు





# ఉస్తాద్ భగత్‌సింగ్ లేటుకి అసలు కారణం త్రివిక్రమా?

ఉన్నాయని, ఆ కారణంగా పవన్ రీమేక్ సినిమాల వైపు మళ్లారని వార్తలు వినిపించాయి. అయితే ఆ ఆరోపణలను హరీష్ శంకర్ పూర్తిగా ఖండించారు.

తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ప్రచారాలు నేను కొట్టివేసినా చాలామంది నమ్మరు. ఇండస్ట్రీలో ఎన్నో వార్తలు వస్తుంటాయి. ఒకవేళ త్రివిక్రమ్ గారితో నాకు నిజంగా విభేదాలు ఉంటే, నేను ఇంటర్వ్యూలలో ఆయన గురించి ఎందుకు మాట్లాడుతాను? అని ప్రశ్నించారు. ఇంకా త్రివిక్రమ్ తో తన రిలేషన్ ను వివరించిన హరీష్ శంకర్, గబ్బర్ సింగ్ విడుదల సమయంలో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేశారు. సంధ్య థియేటర్ లో గబ్బర్ సింగ్ మార్నింగ్ షో చూసిన తర్వాత త్రివిక్రమ్ గారు నన్ను ప్రశంసించారు. హరీష్ బాగా రాశాడు, బాగా తీశాడు. అభిమానులు పవన్ ను ఎలా చూడాలని కోరుకుంటారో అలా చూపించాడు అని చెప్పారు. ఆ మాటలు నేను ఇప్పటికీ మర్చిపోలేను అని తెలిపారు. త్రివిక్రమ్ ను తాను అగ్రజ అని పిలుస్తున్నట్లు చెప్పిన హరీష్ శంకర్, నేను అసిస్టెంట్ డైరెక్టర్ అవ్వకముందే ఆయన ఐదు నంది అవార్డులు అందుకున్నారు. ఆయనతో ఎలాంటి విభేదాలు ఉండే ప్రశ్నే లేదు. ఆయన డైలాగ్స్, రైటింగ్, టేకింగ్ అన్నీ నాకు ఇష్టం అని అన్నారు. ఇటీవల ఉస్తాద్ భగత్ సింగ్ ట్రైలర్ చూసిన తర్వాత కూడా త్రివిక్రమ్ తనకు మెసేజ్ చేసి అభినందించారని వెల్లడించారు. మేమిద్దరం మాట్లాడితే ఎక్కువ సమయం నవ్వుకుంటూ గడుస్తుంది. నేను ఒకటి అంటే ఆయన మరో కౌంటర్ ఇస్తారు. మా మాటలను విని పవన్ గారు కూడా ఆసక్తిగా వింటూ నవ్వుతుంటారు అని చెప్పారు. ఏదేమైనా హరీష్ శంకర్, త్రివిక్రమ్ మధ్య విభేదాలు అంటూ వచ్చిన రూమర్లకు ఫుల్ స్టాప్ పడినట్టే కనిపిస్తోంది. ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలకు ముందు హరీష్ క్లారిటీ ఇవ్వడం ద్వారా అభిమానుల్లో ఉన్న సందేహాలను కూడా ఆయన తొలగించినట్లే.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 20 2026




సీనియర్ హీరోయిన్ సంగీత కీ రోల్ పోషించిన మసూద చాలా మందికి గుర్తుండే ఉంటుంది. హర్రర్ కామెడీ సినిమాలు దున్నేస్తోన్న దశలో టాలీవుడ్‌లో దిగిన ట్రూ హార్రర్ మూవీగా మసూద ప్రేక్షకులను నవ్వించింది. ఆ సినిమాలో సంగీత కుమార్తెగా , దెయ్యం పట్టిన అమ్మాయిగా అద్భుతంగా నటించారు బాంధవి శ్రీధర్. క్యూట్ లుక్స్‌తో, మెస్మరైజింగ్ స్మైల్‌తో ఆ అమ్మాయి అందానికి కూడా మంచి మార్కులే పడ్డాయి. అచ్చ తెలుగు అమ్మాయి అయిన బాంధవికి ఈ సినిమా తర్వాత మరిన్ని ఆఫర్లు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన బాంధవి తొలుత బాలనటిగా చిత్ర సీమలో అడుగుపెట్టారు. మిస్టర్ పర్ఫెక్ట్, రభస, మొగుడు, రామయ్య వస్తావయ్య , మజ్ను తదితర సినిమాలలో ఆమె నటించింది. విద్యాభ్యాసం తర్వాత మోడలింగ్ వైపు అడుగుపెట్టిన బాంధవి .. 2019లో జరిగిన మిస్ ఇండియా పోటీలలో రన్నరప్‌గా నిలిచారు. అదే ఏడాది జరిగిన మిస్ ఆంధ్రప్రదేశ్ 2019 పోటీల్లో విజేతగా నిలిచింది. ఈ క్రమంలో సినీ రంగంలో అడుగుపెట్టిన బాంధవి శ్రీధర్.. మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ వంటి సినిమాల్లో చిన్నా చితకా పాత్రల్లో తళుక్కున మెరిశారు. ఇలాంటి దశలో మసూద సినిమా ఆమెకు బ్రేక్ ఇచ్చింది. ఎలాంటి అంచనాలు లేకుండా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిన్న సినిమా పెద్ద విజయాన్ని అందుకోవడంతో పాటు బాంధవికి కూడా మంచి పేరు తీసుకొచ్చింది. మసూద హిట్ తెచ్చుకున్నా.. ఈ సినిమా విజయంలో ముఖ్య భూమిక పోషించినా.. బాంధవి శ్రీధర్ ఏ సినిమాలోనూ కనిపించకపోవడం చిత్ర సీమలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈమె తన ప్రయత్నాలు గట్టిగానే చేస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ సీనియర్ నటుడు సన్నీ డియోల్ హీరోగా తెలుగు దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న జాట్‌లో బాంధవి ఛాన్స్ కొట్టేసింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం మార్చి 20 2026


పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ మేఘాలు సామాన్యులనే కాకుండా సెలబ్రిటీలను కూడా వణికిస్తున్నాయి. ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ విమాన సర్వీసులు ఒక్కసారిగా నిలిచిపోయాయి. ఈ క్రమంలో టాలీవుడ్ బ్యూటీ సోనాల్ చౌహాన్ దుబాయ్‌లో చిక్కుకుపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తనను సురక్షితంగా భారతదేశానికి చేర్చాలంటూ ఆమె ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేశారు. గత కొన్ని రోజులుగా ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య క్షిపణి దాడులు జరుగుతుండటంతో ఆ ప్రాంతంలోని గగనతలాన్ని మూసివేశారు. భద్రతా కారణాల దృష్ట్యా దుబాయ్ నుండి భారత్ రావాల్సిన అనేక విమాన సర్వీసులను ఎయిర్‌లైన్స్ సంస్థలు రద్దు చేశాయి. వెకేషన్ కోసం దుబాయ్ వెళ్లిన సోనాల్ చౌహాన్, తిరుగు ప్రయాణం కావాల్సిన సమయంలో ఈ పరిస్థితి ఎదురవడంతో అక్కడ విమానాశ్రయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది.


సోనాల్ చౌహాన్

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం మార్చి 20 2026





గబ్బర్ సింగ్ వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ కలయికలో వస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రాశి ఖన్నా, శ్రీలీల కథానాయికలు. దేవి శ్రీ ప్రసాద్ స్వరకర్తగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి ఎస్. తమన్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్ విశేషంగా ఆకట్టుకొని సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేశాయి. అంచనాలు ఆకాశాన్ని తాకుతున్న వేళ, ఉగాది కానుగా మార్చి 19వ తేదీన ఉస్తాద్ భగత్ సింగ్ థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక రాశి ఖన్నా, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా విశేషాలను పంచుకున్నారు. ప్రస్తుతం మీ జీవితం ఎలా ఉంది? ఈ ప్రాజెక్ట్‌లోకి ఎలా వచ్చారు?నా జీవితం ఇప్పుడు చాలా బిజీగా ఉంది. నిజం చెప్పాలంటే, పవన్ కళ్యాణ్ గారి సినిమా అనగానే కథ కూడా వినకుండా ఎంతో ఉత్సాహంతో వెంటనే ఓకే చెప్పేశాను. నేను నా మొదటి సినిమా చేస్తున్నప్పటి నుంచే, పవన్ కళ్యాణ్ గారి స్టార్డమ్ గురించి, పవనిజం గురించి విన్నాను. అప్పుడే ఆయనతో కలిసి ఒక్క సినిమా అయినా చేయాలి అనుకున్నాను. ఉస్తాద్ భగత్ సింగ్‌తో నా కల నెరవేరింది.ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?నా పాత్ర పేరు శ్లోక. తను చాలా మోడరన్ అమ్మాయి. సినిమాలో ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంది. నా పాత్రకు కూడా మంచి క్యారెక్టరైజేషన్ ఉంటుంది. నాకు ఇందులో ఒక మాస్ సాంగ్ ఉంది. నాకు డ్యాన్స్ అంటే ఇష్టం కాబట్టి, ఆ సాంగ్ షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాను.పవన్ కళ్యాణ్ గారితో పని చేసిన అనుభవం ఎలా ఉంది?పవన్ గారు చాలా సింపుల్ పర్సన్, ఎప్పుడూ పుస్తకాలు చదువుతూ కనిపిస్తారు. ఆయనలో ఒక తెలియని అమాయకత్వం ఉంది. మీరు నటి కావాలని ముందే అనుకున్నారా? అని మొదటిరోజే నన్ను అడిగారు. లేదు సార్, నేను ఐఏఎస్ ఆఫీసర్ కావాలనుకున్నానని ఆయనతో చెప్పాను. ఆయన తక్కువ మాట్లాడతారు.. కానీ, ప్రతి మాటలో విలువ ఉంటుంది. నాతో ప్రజా సేవ చేయమని చెప్పారు. పవన్ గారు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారు. ఆయన నుంచి మానవత్వం నేర్చుకున్నాను. ఉస్తాద్ వేడుకలో స్టేజ్ మీద నుంచి పవన్ గారి అభిమానులను చూస్తుంటే, ఆయనను ఒక దేవుడిలా ఆరాధిస్తున్నట్లు అనిపించింది.దర్శకుడు హరీష్ శంకర్ గారి గురించి ఏం చెప్తారు?హరీష్ శంకర్ గారు చాలా స్మార్ట్. ఆయనకు మాస్ పల్స్ బాగా తెలుసు. సాధారణంగా 120 రోజులు పట్టే షూటింగ్‌ను ఆయన కేవలం 40 రోజుల్లోనే పూర్తి చేశారు. సరిగా నిద్ర కూడా పోకుండా సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు.



సినిమా ఇండస్ట్రీలో రూమర్లకు, గాసిప్స్‌కు ఏ మాత్రం తక్కువ ఉండదు. ఈ రంగంలో ఊహాగానాలు, ప్రచారాలకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. అయితే సినీ తారల గురించిన కథనాలు ఇప్పుడూ ఆసక్తిని రేపుతుండటంతో కొందరు క్రిటిక్స్, జర్నలిస్టులు లీక్స్ రూపంలో వాటిని బయటపెట్టి వైరల్ చేస్తుంటారు. ఇదే మాదిరిగా బాలీవుడ్‌లో అత్యంత వివాదాస్పద జర్నలిస్టు, క్రిటిక్, యాక్టర్ కమల్ ఆర్ ఖాన్ () ఓ ఆసక్తికరమైన విషయాన్ని తన ట్విట్టర్ ఖాతా ద్వారా బయటపెట్టారు. ఓ డైరెక్టర్, నిర్మాతకు మధ్య జరిగిన విషయాన్ని గాసిప్‌గా వదిలాడు. ప్రస్తుతం ఆ విషయం కేవలం సోషల్ మీడియాలోనే కాకుండా అటు దక్షిణాది, ఉత్తరాది సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. కేఆర్కే లీక్ చేసిన విషయం ఏమిటంటే? ముందు కేఆర్కే విషయానికి వస్తే.. హిందీ సినిమా పరిశ్రమలో అత్యంత వివాదాస్పద వ్యక్తిగా పేరుంది. ఆయన తన వీడియోల ద్వారా బాలీవుడ్‌లోని సంచలన విషయాలు, ఫేక్ బాక్సాఫీస్ నంబర్లను బయటపెడుతుంటారు. అలాగే తారల మధ్య ఉన్న సంబంధాలను లీక్ చేస్తుంటాడు. అయితే తాజాగా ఓ హౌసింగ్ కమ్యూనిటీలో కాల్పులకు పాల్పడ్డారనే విషయంపై ఆయన అరెస్ట్ అయ్యారు. కొన్ని రోజుల రిమాండ్ తర్వాత ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. తెలుగులోను, తమిళంలోను స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందిన కృతిశెట్టి గురించి ఆయన ట్రోలింగ్ చేస్తూ పోస్టు పెట్టారు. ఓ సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక చేయడానికి ఓ డైరెక్టర్, నిర్మాత ఫైటింగ్ చేసుకొన్నారు. నిర్మాత ఏమో కృతిశెట్టిని తన సినిమా ద్వారా బాలీవుడ్‌లో లాంచ్ చేయాలని భావించాడు. కానీ డైరెక్టర్ మాత్రం తన గర్ల్‌ఫ్రెండ్‌ను ఆ సినిమాలో హీరోయిన్‌గా పెట్టుకోవాలని ప్లాన్ చేశారు. ఈ విషయంలో వారిద్దరికి కుదర్లేదు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 20 2026


దర్శనా బానిక్... మోడల్‌గా కెరీర్ ప్రారంభించి... నటిగా గుర్తింపు పొందిన బ్యూటీ. బెంగాలీ, టాలీవుడ్ సినిమాల్లో వర్ధమాన నటిగా ఇప్పుడిప్పుడే తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. వొడాఫోన్, కలర్స్, బోరోలిన్ వంటి కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా కొనసాగుతోంది దర్శనా బానిక్. తాజాగా బాలీవుడ్‌లో ఎజ్రా, బెంగాలీలో హుల్లోర్ సినిమాలతో అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది.


కావ్య కళ్యాణ్ రామ్

సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం మార్చి 20 2026


కేథరిన్ థ్రెసా.. పేరు గుర్తుందిగా..! దాదాపు పుష్కరం కింద ఇద్దరమ్మాయిలతో, రుద్రమదేవి లాంటి సినిమాలతో ఒకప్పుడు టాప్ లేపిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత కాస్త స్లో అయిపోయారు. మళ్లీ ఇన్నాళ్లకు అమ్మడి పేరు బాగా వినిపిస్తుంది. ఒక్క సినిమాతో జాతకం మారిపోవడం అంటే ఇదే మరి. నిన్నమొన్నటి వరకు కూడా సినిమాలు పెద్దగా లేకుండా ఖాళీగా ఉన్నారు కేథరిన్ థ్రెసా. కానీ ఒక్క సినిమాతో అమ్మడు మళ్లీ బిజీ అయిపోయారు. ఆ సినిమా ఏంటో తెలుసు కదా.. మెగాస్టార్ చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు. ఈ సినిమా తర్వాత కేథరిన్ పేరు మళ్లీ మోర్మోగిపోతుంది. హీరోయిన్లకు సినిమాలు ఎంత ముఖ్యమో.. ఓపెనింగ్స్ కూడా అంతే. వీళ్లు రెండూ రెండు కళ్లలా ఫీల్ అవుతుంటారు. తాజాగా కేథరిన్ సైతం సినిమాలు చేస్తూనే.. మరోవైపు షాప్ ఓపెనింగ్స్, ఇతర కార్యక్రమాలతో బిజీ అయిపోయారు. ముఖ్యంగా చిరంజీవి సినిమా తర్వాత కేథరిన్ మళ్లీ బిజీ అయిపోయారు. ఈ క్రమంలోనే ఈమె హైదరాబాద్‌లోని హిమయత్‌నగర్ తిరుమల ఎస్టేట్‌లో ప్రముఖ హెల్త్, వెల్‌నెస్ సంస్థ 'కలర్స్ హెల్త్ కేర్'లోని నూతన బ్రాంచ్ 'కలర్స్ హెల్త్ కేర్ 2.0'ను ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి కేథరీన్ థ్రెసానే ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఆవిష్కరించారు. ఒక్క సినిమాతో మళ్లీ మునపటి ఫామ్‌లోకి వచ్చేసారు ఈ బ్యూటీ. మన శంకరవరప్రసాద్ గారులో చిరు పక్కనే సినిమా అంతా కనిపించిన ఈ బ్యూటీ.. ఇప్పుడు వరస ఆఫర్స్‌తో పాటు బయట కూడా ప్రైవేట్ ఈవెంట్స్ బాగానే చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈమె కలర్స్ హెల్త్ కేర్ ఓపెన్ చేసారు. ఆధునిక సాంకేతికతతో రూపుదిద్దుకున్న సౌకర్యాలను పరిశీలించిన కేథరీన్ థ్రెసా.. సంస్థ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల ప్రతి ఒక్కరూ లైఫ్‌స్టైల్, ఫిట్‌నెస్, ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు. ప్రజలకు అందం, ఆరోగ్యం కలగాలంటే ఇలాంటి ఆధునిక కేంద్రాలు అవసరం.


కేథరిన్ థ్రెసా

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 20 2026



సోషల్ మీడియాలో కొంత మంది కేటుగాళ్లు పెట్రేగిపోతున్నారు. సాధారణ యువతుల నుంచి సెలబ్రీటీల వరకు ఎవర్నివదలడంలేదు. ఫేక్ ఐడీను క్రియేట్ చేసి తరచుగా వేధింపులకు పాల్పడుతుంటారు. అమ్మాయిలకు ఫేస్ బుక్ లో రిక్వెస్ట్ లు పెట్టి వేధిస్తారు. మరికొంత మంది ఇన్ స్టా లో పెట్టిన పోస్టులకు బూతు కామెంట్స్ పెడతారు. సోషల్ మీడియాలో ఇటీవల ట్రోలింగ్, అసభ్యకరమైన వ్యాఖ్యలు వివాదం హద్దులు దాటిపోయిందని చెప్పుకోవచ్చు. దీనిపై ఎన్ని చర్యలు తీసుకున్న రూమర్స్ రాయుళ్లు, ట్రోలర్స్ మాత్రం  వెనక్కు తగ్గడంలేదు. తాజాగా.. నటి ఈషారెబ్బా ను సైతం సోషల్ మీడియాలో వేధింపులు ఎదురయ్యాయి. ఈషా రెబ్బా, తరుణ్ భాస్కర్ నటించిన ఓం శాంతి శాంతి  మూవీ ఇటీవల విడుదలైంది. ఈ మూవీకి మంచి టాక్ వచ్చింది. ఈషా రెబ్బ అభిమానులు మూవీ బాగుందని చెబతున్నారు. ఈ మూవీ ప్రమోషన్లలో ఇటీవల ఈషారెబ్బ పలు ప్రమోషన్లలో కూడా పాల్గొన్నారు.   తాజాగా.. నటి ఈషా రెబ్బ తన ఇన్ స్టా ఖాతో పెట్టిన పోస్ట్ కు ఒక నెటిజన్లు  చాలా ఛెండాలంగా, అసభ్యంగా కామెంట్స్ చేశాడు. దీనిపైనటి తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. తన మూవీకి చెడ్డపేరువచ్చేలా చాలా అవమాన కరంగా కామెంట్ చేశాడని నటి వాపోయింది. ఇక రీసెంట్‌గా దిగిన ఫొటోస్ సోషల్ మీడియాలో పెట్టింది ఈ భామ ట్రెడిషనల్ డ్రెస్‌లోనే హాట్ ఫొటోలతో అందరినీ అలరిస్తుంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మార్చి 20 2026





ఇండస్ట్రీకి చిన్న నిర్మాతలు చాలా ముఖ్యం- చదలవాడ శ్రీనివాసరావు- చిన్న నిర్మాతలే పరిశ్రమకు పెద్ద దిక్కుఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ సారధ్యంలో ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావుగారితో (నేడు) మార్చి15 ఆదివారం ఉదయం 9 గంటలకు సోమాజి గూడా ప్రెస్ క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్య క్రమం నిర్వహించారు. చిత్ర పరిశ్రమలోని చిన్న సినిమాల స్థితిగతుల అంశం మీద మీట్ ది ప్రెస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రముఖ నిర్మాత ప్రసన్న కుమార్ గారు, ప్రముఖ దర్శకులు అజయ్‌కుమార్‌గారు ఎంతో మంది సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మన సంస్థ గౌరవాధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ప్రభు గారు రాసిన శూన్యం నుండి శిఖరాగ్రం వరకు పుస్తకం గద్దర్ అవార్డ్ సాధించిన సందర్భంగా వారికి శ్రీనివాసరావు

# తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చిన్న నిర్మాతలతో చర్చలు జరపాలి- చదలవాడ శ్రీనివాసరావు

గారి చేతుల మీదగా చిరు సత్కారాభినందన జరుగింది. తదుపరి గౌరవ అధ్యక్షులు బత్తుల జెవి ప్రసాదరావు, సెక్రటరీ సురేష్‌కొండేటిగారు కలిసి ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావుగారికి పుష్పగుచ్చెం అందజేసి ఆయనకు ఓ సన్మానపత్రాన్ని అందజేసి, షాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ... ఈ రోజు ఆదివారం పత్రికా విలేఖరులు ఉదయం తొమ్మిది, పది గంటలకే రావడం చాలా ఆనందంగా ఉంది. ముఖ్యంగా ఈ రోజు మన మిత్రుడు, మన పుత్రుడు మన స్నేహితుడు మన శ్రేయోభిలాషి మన ఆప్తబాంధవుడు ప్రభుగారికి గద్దర్ అవార్డు రావడం యావత్ సినీ పాత్రికేయులందరికీ కూడా ఆనందించదగ్గ విషయం. ఎందుకంటే రైట్ పర్సన్‌కి ఈ అవార్డు వచ్చింది. రైట్ పర్సన్ అని ఎందుకన్నానంటే... నేను మద్రాసు వెళ్ళిన కొత్తల్లో ఉమా (స్వర్గేయ) మిక్కిలినేని జగదీష్‌బాబు, బి.ఎ.రాజుగారు, బి.ఎ. జయ, పసుపులేటిరామారావుగారు, ట్రేడ్‌గైడ్ వెంకటేశ్వరావుగారు, రెడ్డిగారు వీరంతా ఉండేవారు. ఉమాగారు నన్ను పర్సనల్‌గా నన్ను తమ్ముడు అని పిలిచేవారు. ఆయన నాతో ఎన్నో మంచిమంచి పనులు చేయించుకున్నారు. అందుచేత ప్రభుకి నాకు ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఈ మధ్యకాలంలో ప్రభు, నేను ఇంకా ఇంకా దగ్గరయ్యాం. దానికి కారణం జర్నలిస్టులో ఎవరికి ఎటువంటి పని ఉన్నా కూడా తలలో నాలుకలా తయారయ్యి ప్రతిఒక్కరికి చేస్తాడు ప్రభు. దాసరినారాయణరావుగారు ఉన్నప్పుడు ఇండస్ట్రీలో కొంతమందికి చేశారు. కానీ ప్రభు ఏ జర్నలిస్టుకి కష్టమొచ్చినా ఎంత అర్ధరాత్రి అయినా సరే ప్రభు ఉన్నాడు అనే స్టేజికి భగవంతుడు ప్రభుని తీసుకెళ్ళాడు. ఇటువంటి ప్రభు మనందరి ఆయురారోగ్యాలు పోసుకుని నలుగురికి ఇంకా మంచి చేయాలని, గద్దర్ అవార్డు అందుకున్నందుకు అందరి తరపున మరొక్కసారి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. ఇక మీరేమైతే ప్రశ్నలు అడుగుతారో నిస్సదేహంగా అడగండి వాటన్నిటికీ కూడా నేను జవాబులు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు. .పెద్ద సినిమా అయినా, చిన్న సినిమా అయినా కరెక్టుగా తీస్తే 30రోజులు సరిపోతుంది. ఎం.ఎస్. విశ్వనాధ్‌గారుకానీ, విశ్వనాథ్‌గారు కానీ, చక్రవర్తిగారు కానీ మిగతా మ్యూజిక్ డైరెక్టర్లు అందరూ కూడా పాటను హాఫ్‌డేలో కంప్లీట్ చేశారు. ఒక సినిమాకి ఆరు పాటలుంటే మూడు రోజుల్లో కంప్లీట్ అయిపోయాయి. ప్రతి ఒక్కరం ఒక దగ్గరే ఉండి క్వాలిటీగా చేయించుకునేవాళ్ళం. ఇప్పుడు ఈ అధునాతన సంగీతం వచ్చేసి అసలు డైరెక్టర్‌కి కూడా తెలియదు ఆ పాట ఏది వస్తుందో ఏమిటో ప్రొడ్యూసర్‌కి తెలియదు ఎవరికీ తెలియదు. పాత పద్ధతిలో ఉన్నప్పుడే క్వాలిటీ సాంగ్స్ వచ్చేవి. ఎక్కడికి వెళ్ళినా పాత సినిమాల పాటలే వినపడతాయి. కొత్త సినిమాల పాటలు వినపడవు. వీటి వలన క్వాలిటీ తగ్గిపోయింది. సరిగ్గా షూటింగ్ సమయాల్ని ప్లాన్ చేసుకుంటే బావుంటుంది కానీ లేదంటే కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పెరిగిపోయి సినిమా ఇండస్ట్రీ మంచిది కాదనడం సరికాదు. క్వాలిటీ ప్రొడక్ట్ రావాలంటే డిసిప్లయిన్‌గా చేస్తే ఖచ్చితంగా వస్తుంది. చిన్న సినిమాకి నాకు తెలిసి మూడు నుంచి ఐదు కోట్ల వరకు మంచి సినిమాను తీయవచ్చు. మీరు అనవసరంగా ఖర్చు పెట్టడం వల్ల టెన్ పర్సెంట్ స్క్రీన్‌మీద కనిపిస్తే మిగతా టెన్ పర్సెంట్ చెత్త బుట్టలో పడిపోతుంది. గతంలో అడవిరాముడు చిత్రం 26రోజుల్లో తీశారు. ఇటీవలె సంక్రాంతికి విడుదలైన చిత్రాలను తీసుకుంటే నాలుగు చిత్రాల్లో ఒకటి చాలా కాస్ట్‌లీ చిత్రం కానీ తక్కువ బడ్జెట్‌లో తీసిన సినిమానే హిట్ అయింది. ఈ సందర్భంగా ప్రభుగారి సతీమతి అయిన స్వర్గీయ మాధవిగారి పేరు మీద ఉన్న ట్రస్ట్ ద్వారా క్రిటిక్స్ అసోసియేషన్‌కి ప్రభుగారు చదలవాడశ్రీనివాసరావుగారి చేతుల మీదుగా యాభైవేల చెక్కును అందజేశారు.





'ఉస్తాద్ భగత్ సింగ్' సక్సెస్ సెలబ్రేషన్స్



'ధర్మస్థలం' టీజర్ లాంచ్



మోహన్‌బాబు




దర్శకుడు బాబికి కళాసుధ అవార్డు



యూత్ మూవీ పోస్టర్

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



దర్శనా బానిక్